# ప్రభుత్వ సహకారం అందుకోండి

- జీవనోపాధిని పెంపొం దించుకోవాలి
- ఆయిల్ పామ్ మునగ పంట పై గిరిజన రైతులు దృష్టి పెట్టండి..
- ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్



**అశ్వారావుపేట, మే 28, ప్రజాజ్యోతి:** ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అందుకొని కొండరెడ్ల గిరిజన కుటుంబాలు జీవనోపాధిని పెంపొందించుకోవాలని అడవిని వదిలి బాహ్య ప్రపంచంలో జరుగుతున్న అభివృద్ధిని అవగాహన చేసుకుని మెరుగైన జీవనం గడపాలని

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 29 | మే | 2025 ◆ పేజీలు : 5

అప్పటికే వందేళ్ల వసంతంలోకి అడుగెడుతున్న సిరుల మాగానికి తెలియదు.. తన సుసంపన్నమైన చరిత్రకు అవినీతి మకిలిని అంటించేందుకు ఓ దౌర్భాగ్యుడు పునుకుంటు న్నాడని. దక్షిణ భారత దేశంలో ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి కల్పించిన తనకు ఆ ఒక్క ఉద్యోగియే అభాసు పాలు చేస్తుందని సింగరేణి తల్లి ఆనాడు ఊహిం చలేదేమో... ఆనాటి వరకు ఎన్నో సేవ జ్ఞాపకాలతో తన అస్తిత్వాన్ని నిలుపుకున్న సింగరేణికి పైరవి భూతాన్ని అంటించేందుకు ఓ ఆరచకవాధి క్లర్కు ఉద్యోగిగా చేరుతున్నాడని తెలియలేదేమో... ఒకవేళ ఆనాడే సిరుల మాగాణి గుర్తించి ఉంటే ఈనాడు సంస్థలో పరిస్థితులు భిన్నంగా ఉండేయేమో... సింగరేణిలో బదిలీలు, మెడికల్ బోర్డు, కొత్త ఉద్యోగాలు పేరిట ఇంత అవినీతి సామ్రాజ్యం ఏర్పడేది కాదేమో... ఆ ఒక్కడి మాట విని కొందరు అమాయ కులు ఏసీబీ పాలు, మరికొందరు అభాసుపాలు కాకపోయే వారేమో... సింగరేణిలో తొలిసారిగా అవినీతి పనులకు పూనుకొని సంస్థ అస్తిత్వాన్ని, ఎంతోమంది అమాయకుల జీవితాలని బలి చేస్తున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న జీ.కే సంపత్ కుమార్ గురించి ప్రచారంలో ఉన్న ప్రత్యేక కథనం.

5 లో..

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి




# భ్రష్టుపట్టించింది...

# సంపత్తే..!?

- సింగరేణికే కళంకం తెచ్చిన ఉద్యోగి.. ● ప్రతి చోట పైసా వసూల్ వ్యవహారం ● దొంగతనల్లోను సిద్ధహస్తుడు.. ● ప్రతి సంఘం నుండి బహిష్కరణ.. ● ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులే టార్గెట్ గా దందా.. ● బ్లాక్ మెయిలింగ్ చేయడంలోనూ దిట్ట.. ● ఇప్పటికీ సింగరేణిని కలవరపెడుతున్న సంపత్ తీరు.. ● సంస్థ మాజీ ఉద్యోగి, ప్రస్తుత నల్ల కోట్ ముసుగుదారి అంటూ సంపత్ పై కోల్ బెల్ట్ లో చర్చ ● "ప్రజా ప్రభుత్వం" కలగజేసుకొని విముక్తి కలిగించాలని వేడుకోలు ● సంస్థ ఉనికిని భ్రష్టుపట్టించిన జీ.కే సంపత్ కుమార్ "నేరచరిత్ర" పై ప్రచారంలో ఉన్న ప్రత్యేక కథనం..

● త్వరలో అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తాం ● అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి ● అంగన్వాడి అధికారులు జిల్లా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి ● దేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లో... పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది ● వారం రోజులపాటు మిషన్ భగీరథ సమస్యలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి ● ప్రతి మారుమూల ప్రాంత ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలి ● వేసవిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి ● ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ● ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



# అంగన్వాడి అధికారులు చిల్లర రాజకీయాలు చేసే సహించేది లేదు

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 28, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టి ప్రతి సంక్షేమ పథకాన్ని సృజనయం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కోరారు, బుధవారం మంత్రి సీతక్క పర్యటనలో భాగంగా పాల్వంచలోని కొత్తగూడెం కలెక్టరేట్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు ,ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోని ఐడీఓసీ కార్యాలయంలో మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, అంగన్వాడి శాఖలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించాలన్నారు, ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారికి అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు, రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2 లో...

## ప్రభుత్వ సహకారం అందుకోండి




(మొదటి పేజీ తరువాయి...)

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం మండలంలోని గవర్నర్ దత్తత గ్రామమైన గోగులపూడిలోని కొండరెడ్ల యువతీ యువకులు వెదురుతో తయారుచేసిన కళావృత్తుల కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదురుతో తయారు చేసిన కళాకృతులకు మార్కెట్ సౌకర్యం కల్పిస్తామని వినియోగదారుల అభిరుచిని తెలుసుకొని వివిధ రకాలలో డిజైన్లు తయారుచేసి మంచి ధరలకు అమ్ముకుంటూ వ్యాపారాన్ని పెంచుకోవాలన్నారు. వీటితోపాటు మంచి అగరవత్తులను తయారు చేసుకుని అమ్ముకోవాలని ఉద్యోగ గిరిజన యువతి యువకులకు తేనెటీగల పెంపకం, సెల్ ఫోన్, సోలార్ ప్యానల్ రిపేర్లు వంటి స్వయం ఉపాధికి సంబంధించిన శిక్షణను ఐటిడిఏ ద్వారా అందిస్తామని గిరిజన యువతీ యువకులు నేర్చుకొని తద్వారా మరింత మెరుగైన జీవనానికి బాటలు వేసుకోవాలన్నారు. ఇందిరా సౌర జల వికాస పథకం ద్వారా గిరిజన రైతులకు బోరుబావులు తవ్వించి డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంట సాగు చేసుకునేందుకు ప్రభుత్వం నుంచి సహకారం అందిస్తామని ఆయిల్ ఫామ్ మునగ పంటపై రైతులు దృష్టి సారించాలన్నారు. తెలంగాణ గవర్నర్ దత్తత గ్రామాలకు విడుదల చేసిన నిధుల నుండి రూ.5 లక్షల రూపాయల విలువగల టెంట్ హౌస్, మైక్ సెట్ యువకులకు అందించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి గుబ్బల మంగమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, ఎంపీడీవో ప్రవీణ్ ,ఎం పి ఓ సీతా రామరాజు, ఐటిడిఏ డిఈ బాపనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రిక్రూట్మెంట్ సెల్ నందు రోస్టర్ రిజిస్టర్ తనిఖీ

- సింగరేణి ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్
- సింగరేణి ఎస్‌టి అసోసియేషన్ సంక్షేమ సంఘ బృందం



**కొత్తగూడెం సింగరేణి, మే 28, ప్రజాజ్యోతి :** సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని రిక్రూట్మెంట్ సెల్ లో సింగరేణి ఎస్టి ఉద్యోగస్తులు చీఫ్ లైజన్ ఆఫీసర్, వారి సభ్యుల బృందం తనిఖీ నిర్వహించారు. సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టులను అంతర్గత, ఎక్స్టర్నల్ పద్ధతిలో భర్తీ కొరకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిస్టర్లను బుధవారం తనిఖీ చేశారు. జిఎం (పర్సనల్) రిక్రూట్మెంట్ బెర్నడెట్ నికోలస్ మాట్లాడుతూ సింగరేణి ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్, వారి సభ్యుల బృందం రోస్టర్ తనిఖీ పై సంతృప్తి వ్యక్తం చేశారని తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఎస్‌టి ఉద్యోగస్తుల చీఫ్ లైసన్ ఆఫీసర్ & ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య, జిఎం (పర్సనల్) రిక్రూట్మెంట్ బెర్నెడెట్ నికోలస్ , ఎస్‌టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.భాస్కర్ రావు, జనరల్ సెక్రెటరీ బి.నాగేశ్వర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పంతులా, కార్పొరేట్ లైజన్ ఆఫీసర్ కె . హతి రామ్, కార్పోరేట్ ఎస్‌టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.రాంబాబు, కార్పొరేట్ సెక్రటరి బి. రాంసింగ్, రిక్రూట్మెంట్ సెల్ అధికారులు డిజిఏం (పర్సనల్) పి. వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ కె .ప్రకాశ రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు , పిఓఏ సిహెచ్ వెంకట రమణ, రిక్రూట్మెంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి అధికారులు చిల్లర రాజకీయాలు చేసే సహించేది లేదు

(మొదటి పేజీ తరువాయి...)

అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని, 6 గ్యారంటీల అమలు పూర్తవుతున్నాయని అన్నారు, త్వరలోనే అంగన్వాడి కేంద్రాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు, అంగన్వాడీ అధికారులు చిల్లర రాజకీయాలు చేస్తే సైన్ చేయలేదన్నారు, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు, అంగన్వాడి అధికారులు జిల్లా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలని కోరారు, అంగన్వాడి కేంద్రాలలో కాంట్రాక్టర్లు నాణ్యత లేని ఆహారాన్ని సరఫరా చేస్తే వెంటనే వాటిని తిరస్కరించాలన్నారు, పిల్లల పౌష్టిక ఆహార లోపం లేకుండా నాణ్యమైన ఆహారం మాత్రమే అందించాలన్నారు, గ్రామీణ ప్రాంతాలలో పిల్లల ఆలనా పాలన చూసుకోవడం కోసం ప్లస్ కేంద్రాలు త్వరలో ఏర్పాటు చేయడంలో తెలిపారు, వయోవృద్ధుల సంక్షేమానికి అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కోరారు, త్వరలోనే అంగన్వాడీ కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలు ప్రారంభించినట్లు ఈ సందర్భంగా తెలిపారు, వేసవి సెలవు అనంతరం అంగన్వాడీ కేంద్రాల ప్రారంభం సెల్ఫీ విత్ అంగన్వాడీ కార్యక్రమాలు చేపట్టాలన్నారు, వికలాంగులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు, వయవృద్ధులకు టేక్ కేర్ సెంటర్లు త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు, అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పిల్లల అభివృద్ధితో పాటు దేశ అభివృద్ధికి తోడ్పడాలన్నారు, అదేవిధంగా త్వరలో యుద్ధ ప్రాతిపదికన అంగన్వాడి భవన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు, అదేవిధంగా దేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లో,, పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని, అందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించాలని కోరారు,







అదేవిధంగా మిషన్ భగీరథ పై మంత్రి సీతక్క మాట్లాడుతూ గాలి తర్వాత ప్రజలకు అత్యంత విలువైనది నీరు అని , దానిని ప్రజలకు అందించడమే అంతిమ లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు, ప్రతి మారుమూల ప్రాంత ప్రజలకు సురక్షితమైన తగని అందించాలని కోరారు, వారం రోజులపాటు మిషన్ భగీరథ సమస్యలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు, నియోజకవర్గాల వారీగా మిషన్ భగీరథ ద్వారా చేపట్టిన పనులు నివేదికలు అందించాలన్నారు, మిషన్ భగీరథ ద్వారా మంజూరైన , , చేపడుతున్న పనులు వివరాలు స్థానిక శాసన సభ్యులకు అధికారులు తెలియపరచాలని కోరారు , ప్రతి 15 రోజులకు ఒక సారి వాటర్ ట్యాంకులను ప్రతి గ్రామంలో శుభ్రపరిచే విధంగా చూడాలన్నారు, మిషన్ భగీరథ ద్వారా చేపడుతున్న పనులు సమన్వయపరచుటకు ప్రతి నియోజకవర్గానికి ఒక నోడల్ అధికారిని నియమించాలని కోరారు, తాగునీటి సరఫరా లో సమస్యలు తలెత్తితే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు, వేసవిలో తాగునీటి ఎదురులేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు,

అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ పై మంత్రి శీతాక మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ అధికారుల తీరుపై మంత్రి సీతక్క మండి పడ్డారు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా జరుగుతున్న పనులపై సక్రమంగా జరగకపోవడంతో మంజూరైన పనులు పూర్తి చేయడంలో ఇంత నిర్లక్ష్యమా అని మండి పడుతూ ఎండలో పూర్తయిన పనులు ఎందుకు చేయడం లేదని అధికారులు ప్రశ్నించారు, కేశవరావు పనులు చేయకపోతే వర్షాకాలంలో చేస్తారా అని ప్రశ్నించారు, కొంతమంది గుత్తేదారులకే కాంట్రాక్టర్లు పనులు చెబితే కుదరదు అన్నారు, మనకోసం కాంట్రాక్టర్లు ఉన్నారా లేక కాంట్రాక్టుల కోసం మనం ఉన్నామని అధికారులపై పిరుచుకుపడ్డారు, టెండర్లు పూర్తయి పనులు ప్రారంభిం చని కాంట్రాక్ట్ లను రద్దు చేయాలన్నారు, ఇప్పటికైనా అధికారులు పద్ధతి మార్చుకోకపోతే తగిన చర్యలు తప్పనిసరి అన్నారు, వారంలోగా పనులలో పురోగతి చూపించాలని, ప్రస్తుతం జరుగుతున్న పనులు పూర్తిచేస్తే త్వరలో కొత్త పనులకు అనుమతులు ఇస్తామన్నారు, స్థానిక శాసనసభ్యులు పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు, కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయకపోతే వాళ్లను బ్లాక్లిస్టులో పెడతామన్నారు, గిరిజనుల అభివృద్ధికి రోడ్లు బ్రిడ్జిలు ముఖ్యమని, గిరిజన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు, తనకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన శాఖల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నానన్నారు, హెచ్ ఏ ఎం పథకం ద్వారా ప్రతి గ్రామానికి కనెక్టివిటీ ఉండేవిధంగా రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని, స్వాతంత్రం వచ్చిన 75 సంవత్సరాల లో కోయా సామాజిక వర్గంలో తాను మాత్రమే మంత్రివర్గంలో ఉన్నానని ఈ సందర్భంగా అన్నారు అనంతరం ఈ సమావేశంలో వివిధ నియోజకవర్గాలకు చెందిన శాసనసభ్యులు సభ్యులు , జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లు మాట్లాడారు ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పార్టీలతో పాటు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ అనిత రామచంద్రన్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పి బలరాం నాయక్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు, , అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పిరపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి, ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**ఇల్లందు, మే 28, ప్రజాజ్యోతి :** ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను టిడిపి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బుగ్గవాగు బ్రిడ్జి వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ మాట్లాడుతూ యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఎన్టీఆర్ అన్నారు. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి, మండల వ్యవస్థతో ప్రజల వద్దకు పాలన, పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం, రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి తెలుగు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలనే సంకల్పమే ఎన్టీఆర్ ది అన్నారు. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదని, చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు ఎన్టీఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పాలముల బాలకృష్ణ దేశావత్ శ్రీహరి, సీనియర్ నాయకులు శ్యామ్ తివారి, కారు నరసన్న, అయ్యోరి నాగరాజు, సల్మాన్ రాజ్, దగ్గుల లింగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## బర్లగూడెం లో కుష్ఠ వ్యాధి గుర్తింపు

**టేకులపల్లి,మే28,ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్,మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆదేశాల మేరకు కమిటీ హెల్త్ ఆఫీసర్ వర్జ పార్వతి ఆధ్వర్యంలో బుధవారం కొప్పురాయి ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని బర్లగూడెం గ్రామంలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలైన రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు తగ్గడం,రాత్రిళ్లు చెమటలు పట్టడం,దగ్గినప్పుడు తెమడ లో రక్తం పడటం వంటివి ఉన్నట్లయితే వైద్య సిబ్బందిని సంప్రదించి దగ్గరలోని హాస్పటల్ కు వెళ్లి వ్యాధి నిర్ధారణ కొరకు తెమడ పరీక్ష,ఎక్స్ రే పరీక్షలు చేయించుకోవాలని ఒకవేళ క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని అనుమానితులు త్వరగా నిర్ధారణ పరీక్షలు చేయించుకొని మందులు వాడినట్లయితే ఇతరులకు వ్యాధిని సోకకుండా అరికట్టవచ్చని అన్నారు వ్యాధి నిర్ధారణ జరిగితే వ్యాధి పూర్తిగా తగ్గెంత వరకు నిపుణులైన పర్యవేక్షకుల సూచనలు సలహాలతో ఖరీదైన ప్రభుత్వ ఉచిత నాణ్యమైన మందులు క్షయ వ్యాధి గ్రస్తుడు మందులు వాడే కాలానికి పోషకాహార నిమిత్తం నిక్షయ పోషణ యోజన కార్యక్రమం కింద నెల నెల 1000 రూపాయలు రోగి బ్యాంకు ఖాతాలో వేయడం జరుగుతుందని ఇలాంటి సదుపాయాలు ప్రైవేట్ ఆసుపత్రులలో లభించవు కాబట్టి ప్రభుత్వ వైద్యశాలల్ని ఉపయోగించుకుని ఈ సంవత్సరం అంతానికి క్షయ వ్యాధిని



పూర్తిగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. క్షయ వ్యాధి అనుమానితులను త్వరగా గుర్తించడానికి జిల్లా కలెక్టర్ సహకారంతో అందజేయబడిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుసంధానం కలిగిన మొబైల్ హ్యాండ్ హోల్డ్ ఎక్స్రే పరికరము ద్వారా బర్లగూడెంలో మొత్తం 66 మంది అనుమానిత వ్యక్తులకు చాతి పరీక్ష చేసి వారి వద్ద నుండి తెమడ నమూనాలని వ్యాధి నిర్ధారణ కొరకు సేకరించి తెలంగాణ డయాగ్నస్టిక్ పరీక్ష కేంద్రనికి పంపించారు . ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారి డాక్టర్ గోపి లాల్, ఇల్లందు డివిజన్ క్షయ నివారణ అధికారి శంకర్ ,సూపర్వైజర్ పోరండ్ల శ్రీనివాస్,ఎక్స్రే టెక్నీషియన్లు వెంకటేశ్వరరావు, చిర్ర సాయి, ఏఎన్ఎంలు ఇర్ప నాగలక్ష్మి, వీసంకమల ,అరుణా దేవి ,స్రవంతి,స్థానిక పంచాయతీ కార్యదర్శి రమాదేవి,ఆశా కార్యకర్తలు కవిత , హైమావతి, వెంకట నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అథ్లెటిక్స్ విజేతలుగా భద్రాచలం క్రీడాకారులు



**భద్రాచలం,మే 28, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి మహేందర్ అధ్యక్షతన పాల్వంచ లో మంగళవారం జరిగిన జిల్లా అథ్లెటిక్స్ కాంపిటేషన్ లో భద్రాచలం క్రీడాకారులు జిల్లా స్థాయి లో గెలుపొందారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు పాకాల దుర్గాప్రసాద్ చేతులు మీదుగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. భద్రాచలం నుండి ఒక్క జిల్లా స్థాయి లోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మనదేశానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరుతూ క్రీడాకారులకు ఎప్పటికప్పుడు మెళకువలు చెబుతూ వాళ్ళ గెలుపు కోసం శ్రమిస్తున్న జన్ను గిరిప్రసాద్ ను అభినందిస్తూ జూన్ 1న హైదరాబాద్ జింఖాన స్టేడియంలో లో జరగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొనే ఈ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా ముత్యాలమ్మ బొడ్రాయి వేడుకలు



**టేకుల ప ల్లి, మే2 8 , ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామంలో మహిళలు ముత్యాలమ్మ తల్లికి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహిం చారు. డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు సమర్పించారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతను వేడుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, అన్ని సామాజిక వర్గాలకు చెందినటువంటి గ్రామస్తులు కలిసి వినాయక పూజ, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ దేవతలు, బొడ్రాయి, రామాలయం, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, ఆంజనేయస్వామి ఆలయాలలో విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దోర్నాల పాపారావు ,నల్లమసు రాజన్న , బానోత్ సాములు నాయక్, హథీరామ్ నాయక్, బుర్ర ధర్మయ్యా గౌడ్, బొమ్మెర్ల ప్రసాద్, కమిటీ సభ్యులు రత్నా నాయక్ , దోర్నాల శ్రీను, హనుమంతు నాయక్, యాసరపు జనయా, నల్లమాడు శంకర్ , హేమచంద్ర నాయక్ , రవి, వల్లల రామారావు , బుర్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట ప్రచార జాత ప్రారంభం

**భద్రాచలం, మే 28,ప్రజాజ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచాలని, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 25వ తేదీ నుండి జూన్ 5వ తేదీ వరకు పది రోజులపాటు జరిగే బడిబాట కార్యక్రమం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నుండి ఉదయం 7.30 గంటలకు ప్రారంభం అవుతుంది. భద్రాచలం నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలు కలిగిన ప్రాంతాలలో నమోదు పెంచుట కొరకు ప్రచార జాత నిర్వహించబడుతుంది. కావున ప్రారంభ కార్యక్రమాలకు జిల్లా ఆఫీస్ బేరర్లు భద్రాచలం నియోజవర్గం లోని మండలాల ఆఫీస్ బేరర్లు, సీనియర్ సభ్యులు, ప్రభుత్వ పాఠశాలల మనుగడ కోసం చేసే కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని టి యస్ యుటియాఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ కోరారు .

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**భద్రాచలం ,మే 28(ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహానికి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్య కర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొడాలి శ్రీనివాసన్ మాట్లాడుతూ తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహాత్ముడు ఎన్టీఆర్ అని అన్నారు .అనంతరం స్వీట్స్ పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాసన్, రాజా, దేశప్ప, చిట్టిబాబు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## మదన్ లాల్ మృతికి ఎమ్మెల్యే కోరం, మడత నివాళులు



**ఇల్లందు, మే 28, ప్రజాజ్యోతి :** వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ మృత దేహానికి బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ లు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. మదన్ లాల్ మృతి చాలా బాధకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం మదన్ లాల్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## మీడియా స్వేచ్ఛకు భంగం వాటిల్లనీయొద్దు

- జర్నలిస్టుల ఐక్యవేదిక నిరసన



**భద్రాచలం, మే 28, ప్రజాజ్యోతి :** భద్రాచలంలో మీడియా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా ప్రభుత్వం చూడాలని జర్నలిస్టుల ఐక్యవేదిక నాయకులు కోరారు. బుధవారం పట్టణంలోని తెలంగాణ హరిత టూరిజం హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐక్యవేదిక నాయకులు మీడియాపై జరుగుతున్న దాడులను ఖండించారు. కొందరు అధికారులు మీడియా స్వేచ్ఛను భగ్నం చేసేలా కుట్ర చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న మీడియాపై అక్కసు వెల్లగక్కడం సరికాదన్నారు. జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలల్లో ఫీజు రాయితీలు కల్పించాలని, భద్రాచలంలోని ఆసుపత్రుల్లో రాయితీతో కూడిన వైద్యం అందించేలా చూడాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. సమావేశం అనంతరం జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలని, మీడియా స్వేచ్ఛను కాపాడాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక బాధ్యులు , పూనెం ప్రదీప్ , చెట్టి జస్వంత్ , తమ్మల్ల రాజేష్, ఆనంద్, పోకల శ్రీనివాస్, కుప్పాల నాగరాజు, సత్యానంద్, బాలయోగి, రేపాక రామారావు, పిల్లి రాజు, జశ్వంత్, రాజేష్, జయరాం, సంతోష్, లక్ష్మణ్, కిరణ్, రంజిత్ , బాబు లతో పాటు పెద్దసంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.

## మదన్ లాల్ మృతికి బీఆర్ఎస్ నేతల సంతాపం



**భద్రాచలం, మే 28, ప్రజాజ్యోతి :** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ మృతికి భద్రాచలం బీఆర్ఎస్ నాయకులు బుధవారం సంతాపం తెలిపారు. మదన్ లాల్ చిత్రపటానికి బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్, మండల కో-కన్వీనర్ రేపాక పూర్ణచందర్రావులు పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీకి మదన్ లాల్ చేసిన సేవలను కొనియాడుతూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లం జయప్రేమ్ కుమార్, రావూరి రవికిరణ్, చిట్టిమల్ల అనిల్ కుమార్ , ఇమంది నాగేశ్వరరావు, మహిళా నాయకురాళ్లు రవికుమారి, ప్రియాంక, యువజన విభాగం నాయకులు కొల్లిపాక శివ, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## 2వ దశ పర్యావరణ అనుమతులు మంజూరు



**ఇల్లందు, మే 28, ప్రజాజ్యోతి :** నూతన జెకె కోల్ మైన్ ఉపరితల గనికి సంభందించి రెండవ దశ పర్యావరణ అనుమతులను కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ మంజూరు చేయడం జరిగిందని ఏరియా జిఎం వీసం. కృష్ణయ్య తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో జిఎం మాట్లాడుతూ నూతన జెకె కోల్ మైన్ ఉపరితల గని ఏర్పాటుకు ఉన్న అన్ని అడ్డంకులు తొలగినట్టేనని పేర్కొన్నారు. త్వరితగతిన తదుపరి కార్యాచరణ రూపొందించి తగిన చర్యలు చేపట్టి బొగ్గు ఉత్పత్తి అయ్యేలా ఈ ఆర్థిక సంవత్సరంలో నూతన జెకె కోల్ మైన్ ఉపరితల గనికి కేటాయించిన 1.9 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించడానికి సన్నాహాలు రూపొందిస్తున్నామని తెలిపారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- యూరియా విరివిగా వాడొద్దు
- రైతులు సద్వినియోగం చేసుకోవాలి - లక్ష్మీనా రాయణమ్మ



**టేకులపల్లి,మే28,ప్రజాజ్యోతి:** రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని శాస్త్రవేత్తలు డాక్టర్ లక్ష్మీనా రాయణమ్మ, శివ సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా అధిక మోతాదుల్లో వాడటంతో సాగు ఖర్చు పెరగటమే కాకుండా భూమిలో ఉన్న సూక్ష్మ జీవుల సంఖ్య కూడా తగ్గిపోతుంది అని, అలాగే అవసరం మేరకు రసాయనాలను వినియోగించి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.సాగు ఖర్చు తగ్గించుకొని అధిక లాభాలు పొందాలి ఆమె అన్నారు. అన్నదాతలు సుస్థిర ఆదాయాన్ని పొందటానికి పంట మార్పిడిని అవలంబించాలని,అలాగే సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి పురుగు మందుల వాడకం తగ్గించాలని లేని పక్షంలో పురుగుమందుల అవశేషాలు ఆహారాన్ని విషతుల్యం చేసి మానవాళి ఆరోగ్యాన్ని నాశనం చేస్తుంది అని న్నారు.నీటి కుంటలు,ఇంకుడు గుంతలు నిర్మించుకొని నీటి విలువ సామర్థ్యాన్ని పెంచుకోవాలని అలాగే బహుళార్ధక సాధక చెట్లను పెంచుకుని వాతావరణ కాలుష్యాన్ని,నెల కోతను తగ్గించుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ఏ డి ఏ లాల్ చంద్, ఏవో అన్నపూర్ణ, ఏఈఓ రమేష్ పాల్గొన్నారు.

## మండలంలో కేంద్ర బృందం పర్యటన





**ములకలపల్లి, మే 28, ప్రజాజ్యోతి:** కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అండర్ సెక్రెటరీ రాకేష్ కుమార్, మినిస్టర్ ఆఫ్ రురల్ డెవలప్ మెంట్ సెక్షన్ ఆఫీసర్ హమీద్ కుమార్, తో కూడిన కేంద్రం బృదం సభ్యులు మండలంలోని సితారాంపురం, ములకలపల్లి పంచాయితీ లో పర్యటించి కేంద్ర ప్రభుత్వ నిధులు, ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులు ఇంకుడు గుంతలు, నర్సరీలు, బృహత్ ప్రకృతి వనాలను పరిశీలించారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం లో చేపట్టిన మూకమామిడి రహదారిని పరిశీలించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణ లో మొక్కలు నాటారు. ఐకేపీ కార్యక్రమంలో డ్వాక్రా .మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించి డ్వాక్రా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ విద్యా చందన్,ఎంపీడీఓ రేవతి, ఇంచార్జి ఎంపిఓ వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి లు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన మంత్రి సీతక్క

- ఐసిడిఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి
- అంగన్వాడి అధికారులు చిల్లర రాజకీయాలు చేస్తే సహించేదని హెచ్చరిక

**టేకులపల్లి, మే28, ప్రజాజ్యోతి:**టేకులపల్లి మండలం లోని ఐసిడిఎస్ లో జరుగుతున్న అక్రమ వసూళ్ల దందాపై ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనాలకు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఘాటుగా స్పందించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన



సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అంగన్వాడి అధికారులు చిల్లర రాజకీయాలు చేసే సహించేదని హెచ్చరించారు. టేకులపల్లి మండలంలో ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడి టీచర్ల వద్ద నుండి నెల నెల డబ్బులు వసూలు చేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకొని యెడల చర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరలో అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. అంగన్వాడి అధికారులు జిల్లా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లో ఉందని, పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని గుర్తు చేశారు. మరల ఇలాంటి అక్రమ వసూళ్ల దందా కొనసాగించవద్దని కోరారు.

## ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

- మొదటి స్థానం లో ముత్యాలంపాడు టీం
- రెండోవ స్థానం జిన్నెలగూడెం టీం లు కైవాసం





**ములకలపల్లి, మే 28, ప్రజాజ్యోతి:** మూడు రోజులు పాటు గ్యాంగ్ వార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి టోర్నమెంట్ బుధవారంతో ముగిసాయి.మండల పరిధిలోని తళ్ళపాయ పంచాయతీ రింగిరెడ్డిపల్లి గ్రామంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించగా వివిధ పంచాయతీ లను నుండి వచ్చిన టీమ్ లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. మొదటి బహుమతి ముత్యాలంపాడు టీం గెలుపొందగా రెండోవ బహుమతి జిన్నెలగూడెం,మూడవ బహుమతి గ్యాంగ్ వార్ టీం లు కైవసం చేసుకున్నాయి. మొదటి బహుమతి 20 వేల రూపాయిలు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రెండోవ బహుమతి జిన్నెల గూడెం టీం 15 వేల రూపాయలు నాగళ్ళ వెంకటేశ్వర్లు, తిరుపతిరెడ్డి, మూడవ బహుమతి 10 వేల రూపాయిలు మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి ప్రకటించారు. విజేతలకు మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, నాయకులు కారం సుదీర్ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుంపుల రవితేజ,మండల కాంగ్రెస్ నాయకులు శనగపాటి రవి,మడకం చిరుమప్ప,కొండ్రు సుందర్ రావు,కొండ్రు అనిల్ , కీసరి రమేష్,కొండ్రు భాస్కర్,పీ ఈటీలు, గ్రామ పెద్దలు,క్రీడాకారులు,క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

**ఇల్లెందు, మే 28, ప్రజాజ్యోతి :** వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను నేడు ఎక్సైజ్ కార్యాలయంలో వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ రాం ప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 3 ఆటోలు, 2 కార్లు, 9 ద్విచక్ర వాహనాలు వేలంలో ఉన్నట్టు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనవచ్చని, తప్పనిసరిగా ఆధార్ కార్డు, పాన్ కార్డు తీసుకోని రావాలని సూచించారు.



## పంట పొలాల్లో కనిపించే ఆరుద్రపురుగు ఏమాయే

- పూర్వంలో ఈ పురుగు ఆగుపడితేనే వర్షాలు పడేయి
- రైతులకు ఈ పురుగు ఆగుపడితే శుభ సూచకముగా భావిస్తుండేవారు



**కొత్తగూడెం కలెక్టరేట్, మే 28, ప్రజా జ్యోతి :** ఆరుద్ర నక్షత్రంలో ఆరుద్ర నక్షత్రం 6వదిగా ఉండేది. ఇది పరమశివుడికి జన్మ నక్షత్రముగా పూర్వీకులు చెప్తుండేవారు. స్పాంజ్ లాంటి సుతి మెత్తని దేహంతో నేలపై కదలాడే ఎర్రని ఆరుద్ర పురుగుల పరిచయం నేటి తరానికి బహు అరుదుగా అని చెప్పవచ్చు . పిల్లలు వీటిని శరీరంపై పాకించుకుంటూ సీసాలలో, అగ్గి పెట్టెలలో పెట్టుకుని ఆడుకునేవారు. తొలిసారిగా ఆరుద్ర కార్తె లో కనిపించడం వల్ల వీటిని ఆరుద్ర పురుగు అని పూర్వీకులు పిలుస్తుండేవారు. వీటికి రైతు మిత్రులుగా అనే పేరుతో పిలుస్తుండేవారు. ఆరుద్ర పురుగు కనిపించడం రాబోయే వర్షాలకు సూచనగా భావిస్తుండేవారు. ఆరుద్ర పురుగు చెట్లను పంటలకు ఆశించే కొన్ని రకాల హానికర కీటకాల పైన వాలి గుడ్లపైన పరాని జీవులుగా లేసి వాటి భక్షకాలుగా మారుతాయి. ఈ పురుగు వల్ల మానవులకు, పెంపుడు జంతువులకు ఎలాంటి హాని కలగదు. ఈ పురుగులను కొన్ని ప్రాచుర్య దేశాలలో, కొన్ని ప్రాంతాలలో సంప్రదాయ వైద్యంలోనూ ఉపయోగిస్తుంటారు. అయితే వీటికి శాస్త్రీయ ఆధారాలు ఎలాంటివి లేవు. ఆరుద్ర పురుగు జాతిలో మొత్తం మూడు లక్షల రకాలు ఉంటాయి. ప్రపంచంలో ఇంత పెద్ద బందు వర్గ జీవిలో మరొకటి లేదని చెప్పవచ్చు. ఈ ఆరుద్ర పురుగును ఆంగ్లంలో రెడ్ వెల్ వెట్ అని కూడా పిలుస్తుంటారు. ఈ పురుగు నేలను గొల్ల బారే లాగా చేసి పోషకాలు పంటలకు అందేలా సహాయం చేస్తుంటాయని రైతులు భావిస్తుంటారు. పంట పొలాల్లో ఈ పురుగులు కనిపిస్తే రైతులు శుభ సూచకంగా భావిస్తుండేవారు. మక్మల్ క్లాత్ తో శరీరమంతా ఎర్రగా బొద్దుగా అందంగా కనిపించే ఈ పురుగు నేడు ఎక్కడ కనిపించిన దాఖలాలు లేవు. వీటిని కుంకుమ పురుగు అని కూడా పిలుస్తుంటారు. గిరిజనులు మాత్రం ఈ పురుగును గౌరీ గౌరీ అని పిలుస్తుండేవారు. ఆరుద్ర కార్తె లో కనిపించే ఈ పురుగు భూమిలో నుంచి బయటికి వస్తుంటాయి. ఈ పురుగుపై పూర్వీకులు ఆరుద్ర పురుగు లాగా వచ్చి పోయే వారిని శాస్త్రం కూడా ఉందని చెప్తుండేవారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం ప్రారంభ సమయంలో ఈ పురుగు కనిపిస్తే అందరికీ మంచి శుభాలు కలుగుతాయని పూర్వీకులు భావిస్తుండేవారు. కానీ నేడు ఈ పురుగు కనుమరుగైపోయింది.

అప్పటికే వందేళ్ల వసంతంలోకి అడుగెడుతున్న సిరుల మాగానికి తెలియదు.. తన సుసంపన్నమైన చరిత్రకు అవినీతి మకిలిని అంటించేందుకు ఓ దౌర్భాగ్యుడు పునుకుంటున్నాడని. దక్షిణ భారత దేశంలో ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి కల్పించిన తనకు ఆ ఒక్క ఉద్యోగియే అభాసు పాలు చేస్తుందని సింగరేణి తల్లి ఆనాడు ఊహించలేదేమో... ఆనాటి వరకు ఎన్నో సేవ జ్ఞాపకాలతో తన అస్తిత్వాన్ని నిలుపుకున్న సింగరేణికి పైరవి భూతాన్ని అంటించేందుకు ఓ ఆరచకవాధి క్లర్కు ఉద్యోగిగా చేరుతున్నాడని తెలియలేదేమో... ఒకవేళ ఆనాడే సిరుల మాగాణి గుర్తించి ఉంటే ఈనాడు సంస్థలో పరిస్థితులు భిన్నంగా ఉండేయేమో... సింగరేణిలో బదిలీలు, మెడికల్ బోర్డు, కొత్త ఉద్యోగాలు పేరిట ఇంత అవినీతి సామ్రాజ్యం ఏర్పడేది కాదేమో... ఆ ఒక్కడి మాట విని కొందరు అమాయకులు ఏసీబీ పాలు, మరికొందరు అభాసుపాలు కాకపోయే వారేమో... సింగరేణిలో తొలిసారిగా అవినీతి పనులకు పూనుకొని సంస్థ అస్తిత్వాన్ని, ఎంతోమంది అమాయకుల జీవితాలని బలి చేస్తున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న జీ.కే సంపత్ కుమార్ గురించి ప్రచారంలో ఉన్న ప్రత్యేక కథనం.

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి




# భ్రష్టుపట్టించింది...

# సంపతే..!?

- సింగరేణికే కళంకం తెచ్చిన ఉద్యోగి..
- ప్రతి చోట పైసా వసూల్ వ్యవహారం
- దొంగతనల్లోను సిద్ధహస్తుడు..
- ప్రతి సంఘం నుండి బహిష్కరణ..
- ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులే టార్గెట్ గా దందా..
- బ్లాక్ మెయిలింగ్ చేయడంలోనూ దిట్ట..
- ఇప్పటికీ సింగరేణిని కలవరపెడుతున్న సంపత్ తీరు..
- సంస్థ మాజీ ఉద్యోగి, ప్రస్తుత నల్ల కోట్ ముసుగుదారి అంటూ సంపత్ పై కోల్ బెల్ట్ లో చర్చ
- "ప్రజా ప్రభుత్వం" కలగజేసుకొని విముక్తి కలిగించాలని వేడుకోలు
- సంస్థ ఉనికిని భ్రష్టుపట్టించిన జీ.కే సంపత్ కుమార్ "నేరచరిత్ర" పై ప్రచారంలో ఉన్న ప్రత్యేక కథనం..

## చరిత్రను తవ్వి చూస్తే..

అప్పటివరకు శతాబ్ద కాల చరిత్రతో దేదీప్యమానంగా వెలుగగోందుతున్న సిరుల మాగాణి సింగరేణిలో అవినీతి ఆనవాళ్లకు అర్ఘ్యం పోసి భ్రష్టు పట్టించింది సంస్థ డిస్మిస్ ఉద్యోగి సంపతేనని కోల్ బెల్ట్ వ్యాప్తంగా చర్చ నడుస్తోంది. సింగరేణిలో ఉద్యోగిగా చేరినప్పటి నుండి.. డిస్మిస్ అయ్యేంతవరకు తన చరిత్రను తవ్వి చూస్తే నిజమనిపించే ఎన్నో సంఘటనలు సాక్షాత్కారిస్తున్నాయి. పనిచేసిన ప్రతిచోట చేతివాటం ప్రదర్శన, చేరిన ప్రతి సంఘం నుండి బహిష్కరణ, ప్రశ్నించిన ప్రతి వారిపై ప్రేరేపిత దాడులు, చివరిగా 2 సార్లు ఏసీబీ వలలో చిక్కి ఉద్యోగం నుండి నిష్క్రమించబడడం ఇది మూడు ముక్కల్లో జీ.కే సంపత్ కుమార్ జీవిత చరిత్ర. ఈ అంశాలు అప్పటివరకు మచ్చుకకే అయినా ఉద్యోగం నుండి డిస్మిస్ అయిన తర్వాత లాయర్ అవతారం ఎత్తి.. ప్రస్తుతం చేపడుతున్న కార్యకలాపాలు మరింత భయంకరంగా ఉన్నట్టు తెలుస్తోంది. అప్పటివరకు అవినీతి కార్యకలాపాలను ఆచితూచి వెలగబడితే.. ప్రస్తుతం అవి బరితెగింపు చర్యలుగా ఉన్నాయని నిగూఢ సమాచారం. గత అనుభవాలు, ప్రస్తుత ఇల్లీగల్ పన్నాగాలతో ఇప్పటికీ సింగరేణి సంస్థను భ్రష్టు పట్టించేందుకు కృషి చేస్తూనే ఉన్నాడని పలువురు పేర్కొంటున్నారు.

## తెలంగాణ ద్రోహిగాను...

మలిదశలో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతున్న సమయంలో జీ.కే సంపత్ కుమార్ ఉద్యమానికి వ్యతిరేకంగా పనిచేశాడని తెలంగాణ వాదులు తెలుపుతున్నారు. ఈ సమయంలో సంస్థలోని డైరెక్టర్ పా అధికారితో చట్టపట్టలేసుకుని తిరుగుతున్న ఈయన సింగరేణి నుండి ఉద్యమంలో పాల్గొన్నా వారిపై ఆ అధికారితో కలిసి కక్షసాధింపు చర్యలకు పాల్పడేవారని చెబుతున్నారు. ఆ సమయంలో ఉద్యమంలో పాల్గొనని వారిని కావలసిన చోట బదిలీ అవకాశం ఇస్తామని అప్పటి యాజమాన్యం తీసుకున్న చీకటి నిర్ణయానికి సంపత్ కుమార్ ఆసరాగ చేసుకొని ఉద్యోగుల వద్ద నుండి లక్షల రూపాయల కొల్లగొట్టినట్టు అప్పుడు ప్రధాన పత్రికలో కొన్ని కథనాలు సైతం ప్రచురితమయ్యాయి. ప్రత్యేక తెలంగాణకు ఎంతోమంది బలిదానాలు చేస్తుంటే.. తల్లి పాలు తాగి రొమ్మును గుద్దినట్టుగా అప్పట్లో ఇతని వ్యవహార శైలి ఉండేదని కోల్ బెల్ట్ ఉద్యమకారులు తెలుపుతున్నారు. దీంతో అప్పటికి, ఇప్పటికీ తెలంగాణ ద్రోహి గా పని చేస్తున్న ఈ ఆంధ్ర వ్యభిచారి అని పలువురు చర్చించుకుంటున్నారు.

## డైరెక్టర్లు సైతం హడలిపోయేలా..

ఒక్క ముక్కలో చెప్పాలంటే సంపత్ ఎంతటి వారికైనా అవినీతి పాటలు నేర్పగల ఓ సమర్థుడు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఇతను 1987లో ఉద్యోగరిత సింగరేణిలో చేరాడు. సంస్థలో సాధారణ క్లర్క్ గా తన జీవితాన్ని మొదలుపెట్టిన ఇతగాడు వందేళ్ళ చరిత్ర కలిగిన సింగరేణికి అవినీతి మకిలిని అంటించాడని బలమైన ఆరోపణ ఉంది. అమితమైన తన వక్రబుద్ధిని అమాయకులపై ఉపయోగిస్తూ కోట్ల రూపాయలు కూడాగట్టుకున్నట్టు విశ్వసనీయవర్గాలు తెలుపుతున్నాయి. 1989లో కంపెనీ వందవ ఆవిర్భావ సందర్భంగా సెంటినరీ నియామకాల పేరిట పెద్ద సంఖ్యలో ఉద్యోగాలను భర్తీ చేసింది. తన అక్రమ కార్యకలాపానికి శ్రీకారం చుట్టేందుకు ఇదే అదునుగా భావించిన జీ.కే సంపత్ కుమార్ పెద్ద సంఖ్యలో అప్పుడు అవినీతికి పాల్పడ్డాడని బలమైన ఆరోపణలు ఉన్నాయి. అది మొదలు తన ప్రస్థానానికి ఎక్కడ సమస్య లేకుండా సామ, దాన, భేద, దండోపాయాలను ఉపయోగించుకుంటూ వ్యవస్థను నిర్వీర్యం చేశాడని తెలుస్తోంది. సంస్థలో పనిచేసిన ప్రతిచోట కొందరు అనుచరులను ఏర్పరచుకొని అడ్డగోలుగా దోచుకునేవాడని ప్రచారంలో ఉంది. కంపెనీలో ఇతని నిర్వాకానికి డైరెక్టర్ స్థాయి అధికారులే హడలిపోయారంటే ఇతని అరాచకపు శైలి ఎలాంటిదో ఓ అంచనా వేయొచ్చంటున్నారు పలువురు.

## నిరక్షరాసులైన ఉద్యోగులే టార్గెట్..

తొలినాళ్లలో తాను దోచుకునేందుకు నిరక్షరాసులైన ఉద్యోగులనే టార్గెట్ గా చేసుకొని కార్యకలాపాలు కొనసాగించేవాడట. వారి ప్రతి సమస్యను డబ్బుతో ముడిపెట్టి కార్మికుల కష్టాన్ని దోచుకున్నాడని ఆనాటి కార్మికులు తెలుపుతున్నారు. అయితే ఇందులో ప్రధానంగా గిరిజన, కోయ, ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించిన ఉద్యోగులే ఎక్కువ బాధింప పడ్డట్టు తెలుస్తోంది. తన వక్రబుద్ధి నైజంతో అందరిని భయభ్రాంతులకు గురిచేసి పైసా వసూలు చేసుకుంటూ ఎకరాల కొద్ది స్థలాన్ని కొనుగోలు చేశాడని, తన స్వస్థల పరిసర ప్రాంతాలతో పాటు చంద్రుగొండలో.. అధిక మొత్తంలో పంట పొలాలను ఈ అక్రమ సొమ్ముతో కూడగట్టుకున్నాడని తెలుస్తోంది.



సీకేఆర్ భోత్ నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్ దర్యాప్తు



టీబీజీకేఎస్ నుంచి సంపత్‌కుమార్ బహిష్కరణ

## పైపుల దొంగతనం...

పైరవీలను చేసుకోవడమే కాకుండా.. దొంగతనాలలో కూడా ఈ సంపత్ సిద్ధహస్తుడని సన్నిహితులు పేర్కొంటున్నారు. 1997 లో కార్పొరేట్ లోని సెంట్రల్ వర్క్ షాప్ నుండి పైపుల దొంగతనం చేసి సంస్థ విజిలెన్స్ కు దొరికి రికవరీ సొమ్మును తిరిగి చెల్లించినట్టు లిఖిత ఆధారాలు తెలుపుతున్నాయి. గతంలో సింగరేణి పెట్రోల్ బంక్ నిర్వహణలోనూ సంపత్ చేసిన అవకతకల వల్లే.. ఆ వ్యాపారాన్ని సంస్థ వదులుకోవాల్సి వచ్చిందని వినికిడి. ఇతని దొంగతనాన్ని, అవినీతి వ్యవహారాన్ని బట్ట బయలు చేసినా ఉద్యోగులు, సంబంధికుల పైన దాడులు చేయడం ఇతని రోజువారి దినచర్యలో భాగంగా ఉండేదని పేర్కొంటున్నారు. యూనియన్ ఎన్నికల సమయంలో మద్యం, డబ్బు పంపకాలను చేయడం.. ఈ అనైతిక చర్యను అడ్డుకున్న వారిపై దాడులను చేయించడం సంపత్ అరాచకవాదానికి ఓ నిదర్శనమని కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సాక్షిగా ఎఫ్ఐఆర్ చెబుతోంది.

## బహిష్కరణల పైన బహిష్కరణలు..

సంపత్ కుమార్ నేరచరిత్ర కి ప్రస్తుతానికి ఎన్నో ఆనవాళ్లు ఉన్నాయి. సింగరేణిలోని ప్రతి కార్మిక సంఘం నుండి అనేకసార్లు బహిష్కరణకు గురైన ఏకైక వ్యక్తి గా సంపత్ నిలిచాడు. ఐఎన్టియుసి, ఏఐటియుసి, టిఎన్టియుసి, హెచ్ఎంఎస్, టీబీజీకేఎస్ సంఘాలకు అవినీతి మరకను అంటించే ప్రయత్నం చేసిన దౌర్భాగ్యుడు సంపత్ అని ఆ సంఘ నేతలు కొందరు ఇప్పటికీ పేర్కొంటున్నారు. దాంతోపాటు సింగరేణి ఉద్యోగిపై రెండుసార్లు ఏసీబీ దాడులు, ఈ నేపథ్యంలో ఉద్యోగం నుండి డిస్మిస్ అయినా అనైతిక ఘనత కూడా ఇతనిదేనని అసహ్యించుకుంటున్నారు. జీకే సంపత్ తీరు ఇప్పటికీ సంస్థను కలవరపెడుతోందని.. ఉద్యోగం నుండి డిస్మిస్ అయినా తిరిగి ఆర్టిఐ ల పేరిట సింగరేణిని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని కొందరు సంఘం నాయకులు ఆవేదన వెళ్లబుచ్చుకుంటున్నారు. సంస్థ వ్యాప్తంగా ఎంతో మంది అనుచరులను ఏర్పరచుకొని తన అక్రమ సామ్రాజ్యాన్ని ఇంకా కొనసాగిస్తూనే ఉన్నాడని తెలుపుతున్నారు. ఈ అవినీతిపరుడి ఆగడాలను స్వయంగా ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ కలగజేసుకొని సింగరేణికి విముక్తి కలిగించాలని కార్మిక లోకం కోరుకుంటుంది.